# THE WORD OF TRUTH

# రేడియో శ్రీలంక ద్వారా క్రీస్తు సంఘముల సువార్త ప్రసారములు

**తెలుగు — SATYA VANI**

ప్రతి ఆది, మంగళ, గురు, శుక్ర, శనివారాల్లో
మధ్యాహ్నం గం 2-30 కు

**ఇంగ్లీషు — THE VOICE OF TRUTH**

సోమవారము — 9-00 to 9-15 p. m.
బుధవారము — 9-30 to 9-45 a. m.

**హిందీ — SATYA SUSAMACHAR**

మంగళవారము, గురువారము, శుక్రవారము — 9-00 to 9-15 p. m.
ఆదివారము — 1-30 to 1-45 p. m.

**తమిళం — SATYA VAZHI**

మంగళవారము — 5-30 to 5-45 p. m.
గురువారము, శుక్రవారము — 6-45 to 7-00 p. m.

**మలయాళం — THE VOICE OF TRUTH**

మంగళవారము, శుక్రవారము — 3-45 to 4-00 p. m.

ఈ కార్యక్రమములను అందరు వినండి. అందరికీ విన్పించండి. తెలుగు, ఇంగ్లీషు భాషలలో లభ్యమగు ఉచిత బైబిలు కరస్పాండెన్సు కోర్సులలో చేరి ఒక క్రొత్త నిబంధనను ఉచితంగా పొందండి. ఈ రోజే మాకు వ్రాయండి:

**SATYA VANI**
**P.O. Box. 80**
**KAKINADA - 533 001**

రాజన్ ఎలక్ట్రిక్ ప్రెస్, కాకినాడ.

# సత్యవాక్కు

## క్రైస్తవ మాసపత్రిక

పోస్ట్ బాక్స్ - 80, కాకినాడ - 533 001

ఎడిటర్ :
జె. సి. ఛోట్

మేనేజింగ్ ఎడిటర్ :
జాషువా గూటం

ంచిక 7 ఫిబ్రవరి 1985 సంపుటి 5


# సంపాదకీయము

## మూడు మరణాలు
*(Three Deaths)*

మరణాన్ని గూర్చి మనం సాధారణంగా ఆలోచించడానికి ఇష్ట డం. ఈ లోకంనుంచి భౌతికంగా వెడలిపోవడం అదియని మనం ధారణంగా అనుకొంటాము. దాన్ని దుఃఖము, బాధ, ప్రాణం వడం, బంధుమిత్రులనుండి శాశ్వతంగా వేరై పోవడం మొదలగు టితో సమన్వయిస్తాము. అనారోగ్య కారణంగా అది నెమ్మదిగా ంభవింపవచ్చు. లేదా అనుకోని సమయాన అకస్మాత్తుగా కలుగ చ్చు. అది యౌవనులకు, వృద్ధులకు, ధనికులకు బీదలకు, మంచివారికి ష్టవారికి కలుగవచ్చు. అది అందరకు వస్తాది. అది ఖచ్చితంగా వరిగా అందరికి వస్తాది గనుక దాన్ని గూర్చి అందరు భయపడ్తారు.

మరణాన్ని గూర్చి మనం పై మాటలు చెప్పుకొన్నను, దానికి రొక ప్రక్క కూడ ఉన్నదని మనం తెలిసికోవాలి. అదేమంటే డు జీవించాలంటే మరణించాలి. ఇదొక ప్రకృతి సూత్రం. భూమిలో పాతిపెట్టబడిన ఏ విత్తనాన్నయినా చూడు. దానిలోనుండి

జీవం ఉద్భవించాలంటే ఆ విత్తనం లేక బీజము చావాలి. ఒక
క్రైస్తవుడగుటలో దేవునికి లోబడేటప్పుడు ఇదే జరుగును. ఒక
తన పాపాల విషయమై మరణిస్తాడు, నీటి బాప్తిస్మమునందు వ్య
వుతో పాతిపెట్టబడతాడు, క్రొత్త జీవితం జీవించడంకోసం తిరిగి
బడతాడని పౌలు చెప్పాడు (రోమా 6:3-8). భౌతిక మరణం
కూడ యిది సత్యం. మరణంలో ఒకడు మాంసపు శరీరాన్ని కో
తాడు గాని సమాధి యనంతరం జీవం వాగ్దానం చేయబడింది. ది
పౌలు యిట్లు వివరించాడు: "అయితే మృతులేలాగు లేతురు? వా
శరీరముతో వత్తురని యొకడు అడుగును. ఓ అవివేకీ, నీవు విత్తు
చచ్చితేనేగాని బ్రదికింపబడదుగదా. నీవు విత్తుదానిని చూడగా
గోధుమగింజయైనను సరే, మరి యేగింజయైనను సరే, వట్టిగింజ
విత్తుచున్నావు గాని పుట్టబోవు శరీరమును విత్తుటలేదు. అయి
దేవుడే తన చిత్తప్రకారము నీవు విత్తినదానికి శరీరము ఇచ్చు
మరియు ప్రతి విత్తనమునకును దానిదాని శరీరము ఇచ్చుచున్నా
మాంసమంతయు ఒక విధమైనది కాదు. మనుష్య మాంసము వే
మృగమాంసము వేరు, పక్షిమాంసము వేరు, చేపమాంసము వే
మరియు ఆకాశ వస్తు రూపములు కలవు, భూవస్తురూపములు కల
ఆకాశ వస్తురూపముల మహిమ వేరు, భూవస్తురూపముల మహిమ వే
సూర్యుని మహిమ వేరు, చంద్రుని మహిమ వేరు, నక్షత్రముల మహి
వేరు. మహిమనుబట్టి యొక నక్షత్రమునకును మరియొక నక్షత్రమున
భేదము కలదుగదా. మృతుల పునరుత్థానమును ఆలాగే. శరీరము క్ష
మైనదిగా విత్తబడి అక్షయమైనదిగా లేపబడును. ఘనహీనమైనదిగా వి
బడి మహిమగలదిగా లేపబడును; బలహీనమైనదిగా విత్తబడి బల
నదిగా లేపబడును; ప్రకృతి సంబంధమైన శరీరముగా విత్తబడి ఆత్మ
సంబంధ శరీరముగా లేపబడును. ప్రకృతి సంబంధమైన శరీరమున్నది
గనుక ఆత్మసంబంధమైన శరీరముకూడ ఉన్నది" (1 కొరింథీ 15:35-44)

మానవశరీరాన్ని గూర్చిన ఒక విషయమేమంటే, అది ఎల్లప్పుడు కృషించుచునే యుంటాది. ఒకడు పుట్టిన నాటినుండి చనిపోయే నాటివరకు అనేక మార్పులు జరుగుచు యుంటాయి. ఒకడు వృద్ధుడగును, అతని కళ్లు బలహీనమైపోతాయి, వినికిడి తగ్గుతాది, తల వెంట్రుకలు నెరుస్తాయి, చర్మము ముడతలు పడతాది, మొదలగునవి జరుగుతాయి. అట్టి వారికి పౌలు ఇట్లు చెప్పుచున్నాడు: "కావున మేము అధైర్యపడము; మా బాహ్యపురుషుడు కృశించుచున్నను, ఆంతర్యపురుషుడు దినదినము నూతనపరచబడుచున్నాడు. మేము దృశ్యమైనవాటిని చూడక అదృశ్యమైన వాటినే నిదానించి చూచుచున్నాము గనుక క్షణమాత్రముండు మా చులకని శ్రమ మా కొరకు అంతకంతకు ఎక్కువగా నిత్యమైన మహిమ భారమును కలుగజేయుచున్నది. ఏలయనగా దృశ్యమైనవి అనిత్యములు, అదృశ్యమైనవి నిత్యములు" (2 కొరింథీ 4:16-18). ఈ భౌతిక సంగతులు క్రమంగా క్షీణించిపోవునవనే దృష్టితో క్రైస్తవుడు వాటిని చూచుచు ఆత్మీయముగా ఎదుగును. ఒకానొక దినమందు అతడీ జీవితాన్ని విడిచి ప్రభువుతో యుండుటకు ఒక క్రొత్త జీవితంలో ప్రవేశించుటకొరకు ఎదురుచూచుచు యుండును.

పౌలు కాలంలో యున్న కొంతమంది క్రైస్తవులు పునరుత్థానం లేదని నమ్మించబడ్డారు. అందువలన అతడు ఇట్లు తర్కించాడు: "మృతుల పునరుత్థానము లేనియెడల క్రీస్తుకూడ లేపబడి యుండలేదు... క్రీస్తు లేపబడనియెడల మీ విశ్వాసము వ్యర్థమే, మీరింకను మీ పాపములలోనే యున్నారు. అంతేకాదు క్రీస్తునందు నిద్రించిన వారును నశించిరి. ఈ జీవితకాలము మట్టుకే మనము క్రీస్తునందు నిరీక్షించువారమైన యెడల మనుష్యులందరికంటె దౌర్భాగ్యులమై యుందుము. ఇప్పుడైతే నిద్రించిన వారిలో ప్రథమఫలముగా క్రీస్తు మృతులలోనుండి లేపబడి యున్నాడు" (1 కొరింథీ 15:13-20).

క్రైస్తవునికున్న నిరీక్షణను బట్టి ఈ జీవితము సహించదగినదయి... క్రైస్తవుడు కానివాని సంగతి యేమి? ఈ జీవిత కాలము తరువాత ని... క్షించుట కతనికేమీ లేదు గనుక అతనిది దౌర్భాగ్యజీవితమౌతాది.

గమనించదగిన మరొక విషయమేమంటే, అందరు లేపబడుదు... రని క్రీస్తు చెప్పాడు. సమాధియనంతరం జీవమునుగూర్చి నమ్మనివా... కొందరుంటారు. ఆ క్రొత్త జీవితాన్నిగూర్చి పెక్కుమంది సంసిద్ధు... కారు. అయినను అది వస్తాది. "దీనికి ఆశ్చర్యపడకుడి; ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమున సమాధులలోనున్న వారందరు ఆయన శబ్దము విని మేలుచేసినవారు జీవపునరుత్థానమునకును, కీడుచేసినవా... తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు" (యోహాను 5:28, 29)

అయితే లేఖనములు మూడు మరణాలనుగూర్చి చెప్పుచున్న సంగతులను గమనిద్దాం. వాటిని అప్పుడే మనం కొంత చెప్పుకున్నాం గాని వాటి నొక్కొక్కదానిని గమనిద్దాం.

1. క్రైస్తవులయ్యే సమయంలో పాపములయెడల మన... మృతులమౌతాము. పాపములయెడల మృతి పొందడంలో ఒకడు పా... ములనుగూర్చి మారుమనస్సు పొందుతాడు, వాటినుండి వైదొల... తాడు. మానవుడు తన పాపములవిషయమై మారుమనస్సు పొందాల... దేవుడు కోరుచున్నట్లు బోధించు లేఖనములు అనేకమున్నాయి (అపొ. కా. 17:30; లూకా 13:3). తరువాత నీటిలో బాప్తిస్మము పొం... నప్పుడు, అతని పాపములు కడుగబడతాయి. ఒక క్రొత్త వ్యక్తిగ... అతడు లేపబడతాడు (అపొ. కా. 22:16). యోహాను 3:3-5లో యి... క్రొత్తజన్మ యని పిలువబడింది. 2 కొరింథీ 5:17లో, కొరింథులో... యున్న క్రైస్తవులతో పౌలు ఇట్లు చెప్పాడు: "కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను." అయితే క్రీస్తునందున్నవాడు నూతనసృష్టి యని గమనించుము. ఒకడు క్రీస్తునందెట్లు ప్రవేశిస్తాడు? అనే ప్రశ్న మన...

రావచ్చును. రోమా 6:3, 4, గలతీ 3:26, 27ల ప్రకారము బాప్తిస్మముద్వారా ప్రవేశిస్తాడు.

2. తరువాత భౌతికమరణం ఉన్నది. "మనుష్యులొకసారే మృతి పొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును" అని వ్రాయబడియున్నది (హెబ్రీ 9:27). జీవము కొంతసేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరివంటిదని యాకోబు చెప్పుచున్నాడు (యాకోబు 4:14). "స్త్రీ కనిన నరుడు కొద్ది దినములవాడై మిక్కిలి బాధ నొందును" అని యోబు చెప్పుచున్నాడు (యోబు 14:1). ఒకడు దేవునిబిడ్డ అయినను, కాకపోయినను మరణం సంభవిస్తాది. శరీరమునుండి ప్రాణము వేరుకాగానే (యాకోబు 2:26) శరీరము మన్నయిపోతాది. ఆత్మ దాన్ని దయచేసిన దేవునియొద్దకు చేరుతాది (ప్రసంగి 12:7). తీర్పు నొందడానికి, నిత్యగమ్యంలో ప్రవేశించడానికి ఆత్మ దేవునియొద్దకు చేరుతాదని దీని భావము. నీతిమంతులు నిత్య జీవములో ప్రవేశిస్తారు. అనీతిమంతులు నిత్య శిక్షలోనికి పంపబడతారు (మత్త 25:46).

3. చివరిగా 'రెండవమరణము' లేక నిత్యమరణ మున్నది. యోహాను ఇట్లు చెప్పాడు: "మరణమును మృతుల లోకమును అగ్నిగుండములో పడవేయబడెను; ఈ అగ్నిగుండము రెండవ మరణము. ఎవని పేరైనను జీవగ్రంథమందు వ్రాయబడినట్లు కనబడనియెడల వాడు అగ్నిగుండములో పడవేయబడెను" (ప్రక 20:14, 15). "పిరికివారును, అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధకులును, అబద్ధికులందరును అగ్ని గంధకములతో మండు గుండములో పాలుపొందుదురు; ఇది రెండవ మరణము" అని కూడా అతడు చెప్పాడు (ప్రక 21:8). గనుక ఈ మరణము ఆత్మీయ మరణము, నిత్యమరణము. ఆత్మ ఇక ఉండకుండ పోవుటయని కాదు గాని ఒకడు దేవునినుండి నిరంతరము వేరై

పోవునని దీని భావము. అట్టి ప్రదేశమునకు పోకుండా మనమంతా జాగ్రత్తపడాలి.

ఈ మరణాల్లో కొన్నింటిని మనమంతా అనుభవిస్తాము. భవిష్యత్తుకొరకు సరిగ సిద్ధపడియుండునట్లు మనం ఇప్పుడే చర్య తీసుకోవాలి. మన పాపములవిషయమై మనము మృతిజెంది దేవుని కలిసికొనుట సిద్ధపడియుండినయెడల భౌతికమరణాన్ని గూర్చి మనం భయపడనవుసరం లేదు. ఇంకా, భౌతికమరణానికి మనం సిద్ధపడినయెడల, రెండో మరణాన్ని గూర్చి మనం చింతించనవుసరం లేదు. పాపముల యెడల మృతిబొంది, క్రీస్తునందు జీవముగలవారమైతే, ప్రభువుతో నిరంతరము జీవించుటకు మనము సిద్ధపడి యుంటాము. దీనిని మనసులో యుంచుకొని, పౌలు ఇట్లనుచున్నాడు: "క్షయమైన యీ శరీరము అక్షయతను ధరించుకొనవలసి యున్నది; మర్త్యమైన యీ శరీరము అమర్త్యతను ధరించుకొనవలసి యున్నది. ఈ క్షయమైనది అక్షయతను ధరించుకొనినప్పుడు, ఈ మర్త్యమైనది అమర్త్యతను ధరించుకొనినప్పుడు - విజయమందు మరణము మ్రింగివేయబడెను అని వ్రాయబడిన వాక్యము నెరవేరును. ఓ మరణమా, నీ విజయమెక్కడ! ఓ మరణమా, నీ ముల్లెక్కడ! మరణపు ముల్లు పాపము. పాపమునకున్న బలము ధర్మశాస్త్రమే. అయినను మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగునుగాక" (1 కొరింథీ 15:53-57).

---

బైబిలు గ్రంథం దేవుని వాక్యం - 6

## బైబిలు - విజ్ఞాన శాస్త్రము

### (The Bible and Science)

బైబిలు విజ్ఞానశాస్త్రపు అచ్చుపుస్తకం కాదు. దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగ సిద్ధపడి యుండునట్లు

దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షణ చేయుటకును అది ప్రయోజనకరమై యున్నది (2 తిమో 3:16, 17). గనుక విజ్ఞానశాస్త్రమును తరచుటగాక సత్ప్రవర్తనను గరపుటయే బైబిలు ముఖ్యోద్దేశం.

అయినను ప్రపంచమందలి సమస్త సంగతులనుగూర్చి బైబిలు ఎరిగియే యున్నది. అందువలన వైజ్ఞానికశాస్త్ర సంగతులనుగూర్చి కూడ అక్కడక్కడ అది చెప్పుచున్నది.

కొందరు బైబిలు వ్యతిరేకులు, శాస్త్రపరిజ్ఞానము లేనివారు బైబిలు విజ్ఞానశాస్త్రముతో ఐక్యత జెందుటలేదు గనుక దాని గ్రంథకర్తలు నాటి అజ్ఞానులే యని చెప్పుచుందురు. బైబిలు లేఖకులు చెప్పిన సంగతులపై దైవప్రేరణ ఆధారపడి యున్నందున, బైబిలు విజ్ఞానశాస్త్రముతో ఏకీభవించుచున్నదా? యను ప్రశ్నను మనం వేయవలసి వచ్చుచున్నది.

పై ప్రశ్నకు సరియైన జవాబు చెప్పుకొనుటకు ముందు విజ్ఞానశాస్త్రం అంటే యేమిటో ఎరుగుట అవుసరం. కొన్ని పరిహాసాస్పదమైన సిద్ధాంతములు (theories) నిరూపింపబడినను, నిరూపింపబడక పోయినను వాటిని విజ్ఞానశాస్త్రం (Science) గా కొందరు అంగీకరించేస్తారు. అయితే నిరూపించదగినట్టి పరిపూర్ణ విజ్ఞానమే విజ్ఞానశాస్త్రము అని చెప్పవచ్చును. 2+2=4 అని మానవులు నిరూపించినందుననే మనకు గణితశాస్త్రము (mathematics) లభించినది. హైడ్రోజన్, ఆక్సిజన్ అను వాయువులను సరియైన నిష్పత్తిలో కలిపినయెడల నీరు తయారగునని మానవులు నిరూపించిరి. అందుచే మనకు రసాయనికశాస్త్రము (Chemistry) గలదు. విజ్ఞానశాస్త్రమునకును, శాస్త్ర సిద్ధాంతములకును గల భేదమును ఈ దిగువ ఉదాహరణలను బట్టి మనము చూడవచ్చును.

పురావస్తు పరిశోధనశాఖవారు కొన్ని సంవత్సరముల క్రితము

నై లునదీ డెల్టా ప్రాంతమున త్రవ్వుచుండగా మానవులచే తయారు చేయబడిన పాత్ర నొకదానిని కనుగొన్నారు. ఆ పాత్రపై వ్రాయబడిన మంటిపొరలనుబట్టి అది 30 వేల సంవత్సరాలనుండి భూమిలో పాతి పెట్టబడి యున్నట్లు కొందరు అంచనా వేసారు. అయితే 6 వేల సంవత్సరాల క్రితమే మానవుడు ఉద్భవించినట్లు బైబిలు సూచించుచున్నది. అయితే మరింత ఆధునిక పరిశోధనలవలన కనుగొనబడిన ఆ పాత్ర రోమాదేశపు పాత్రలలో నొకటి యని తేలినది. ఆ పాత్ర కాలమును నిర్ణయించిన సూత్రములనే శాస్త్రమనియు, అట్టి శాస్త్రముతో బైబిలు ఏకీభవించుట లేదనియు పరిగణింపబడినది. నిరూపింపబడని సిద్ధాంతములతో గాక పరిపూర్ణ విజ్ఞానశాస్త్రముతో బైబిలు ఏకీభవించుచున్నది.

## విజ్ఞాన శాస్త్రము – మోషే

బైబిలునందలి మొదటి వచనమే గంభీరమైన వైజ్ఞానిక సూత్రములతో నిండియున్నది. "మానవ జ్ఞానమునకు అందని అయిదు స్పష్ట సంగతులున్నవి. అవేవన - కాలము (Time), శక్తి (Force), క్రియ (Action), రోదసీ లేక మహాకాశము (Space) మరియు పదార్థము (Matter) అని గత శతాబ్దపు అంతమందు హెర్బర్ట్ స్పెన్సర్ అను వైజ్ఞానికుడు చెప్పాడు. దేవుని ఉనికిని సందేహించు వారిలో అతడొకడు. ప్రపంచమందలి విషయాలన్నిటికీ ఈ అయిదు సంగతులు మూలాధారమై యున్నవి. అతడు చెప్పినది ఒక గొప్ప వైజ్ఞానికశాస్త్ర ప్రకటన యని గణించబడినది. కాని మనము బైబిలును తెరచిన యెడల స్పెన్సరు శాస్త్రజ్ఞునికన్న 3500 సంవత్సరముల క్రితమే మోషే ఆ సత్యమును మిక్కిలి క్లుప్తముగా మొదటి వచనములోనే తెలియజెప్పాడు.

మానవ జ్ఞానమున కందనట్టియు, ప్రపంచానికి మూలాధారమైనట్టియు ఈ 5 విషయాలను గూర్చి మోషే వ్రాసిన క్లుప్త ప్రకట

ధము నతి జాగ్రత్తతో పరిశీలించతము: "ఆదియందు (కాలము) దేవుడు (శక్తి) భూమిని (పదార్థము) ఆకాశమును (రోదసీ) సృజించెను (క్రియ)" (ఆది 1:1). ఈ 5 విషయములను మోషే ఎరిగినవాడని తలంచెదమా? లేక దైవావేశమువలన నడిపింపబడినవాడని తలంచెదమా?

మోషే కాలమందు భూగోళ శాస్త్రమునుగూర్చి గాని, సాగర గర్భ శాస్త్రమునుగూర్చి గాని (Geography & Oceanography) ఏమియు తెలియబడలేదు. వారికి తెలిసినదంతయు పశమట మహాసము ద్రమగు మధ్యధరా సముద్రము మాత్రమేఅయ్యుండవచ్చును (యెహో 1:4). దానిని లక్ష్య పెట్టక నే సృష్టిజరిగిన మూడవదినమునుగూర్చి మోషే యిట్లు చెప్పాడు: "దేవుడు ఆకాశముక్రిందనున్న జలము లొకచోటనే కూర్చబడి ఆరిన నేల కనబడుగాక యని పలుకగా ఆ ప్రకార మాయెను. జలరాశికి ఆయన సముద్రములు అని పేరు పెట్టెను (ఆది 1:9, 10). దేవుడు జలములన్నిటిని ఒకచోటనే కూర్చినట్లు మోషే చెప్పాడు. భూగోళాన్ని పరీక్షించినప్పుడు మోషే చెప్పినది సత్యమని మనము అంగీకరిస్తాము. అప్పటికి వారికి తెలిసింది ఒక్క సముద్రము మాత్రమే అయినను ఆ జలరాశికి ఆయన సముద్రములు అని పేరు పెట్టెను అని చెప్పునపుడు మోషే బహువచనమునే ప్రయోగించాడు. దానిని మోషే మానవ జ్ఞానాన్నిబట్టి కనుగొన్నాడా? లేక దేవుడతనికి బయలుపరచాడా?

ఆధునిక జీవశాస్త్రము (Biology) జీవనోత్పత్తిలో జీవన ప్రమాణమునందు వృక్షాదులను అడుగున ఉంచుచున్నది. అల్పజీవ రాసులనుండి పైకి పోవునప్పుడు నేటి విజ్ఞానశాస్త్రము జలచరములు, పక్షులు, వివిధరకములైన జంతువులకంటె మానవుడు భూమిపై చివ రగ ఉద్భవించిన ఉత్కృష్టజీవియని చెప్పుచున్నది. ఆదికాండము మొదటి అధ్యాయములో మోషేకూడ అదే క్రమప్రకారము జీవనో

త్పత్తినిగూర్చి వ్రాసాడు. అయితే జీవరాసులు పరిణామము (Evo-lution) చెంది జన్మదశనుండి ఉత్కృష్టదశకు మారుటవలన వివిధ జాతులు కలిగినవని కొందరు శాస్త్రజ్ఞులును, వివిధజాతులు సృష్టి ప్రకారము క్రమముగ కలిగినవని మోషేయు చెప్పుటచే వీరిద్దరి ఇక్కడమాత్రమే వ్యత్యాసము కనబడుచున్నది. పరిణామసిద్ధాంతము నిరూపింపబడలేని ఊహామాత్రమే యని అందరు అంగీకరించినదే. మోషే వివరించిన సృష్టి క్రమముతో ఏకీభవించని స్థిరవిజ్ఞానశాస్త్రప్ర వాస్తవము ఏమీ లేదు. విజ్ఞానశాస్త్రము తెలియని మోషే, ఇటీవల శాస్త్రపరిశోధనవలన కనుగొనబడిన సంగతులను ఆదికాండము మొదటి అధ్యాయములోనే ఎట్లు వ్రాయగలిగాడు? దేవుడతనికి చెప్పగా అతడు వ్రాసాడనుటయే దానికి వివేచనపూర్వకమైన జవాబు!

(సశేషం)

—మోరిస్ బెయిలీ

## బూ మ్ రా ం గ్
### (Boomrang)

ఆస్ట్రేలియా దేశంలో ఆదిమవాసులు ఉపయోగించే ఒక రకమైన ఆయుధం పేరు "బూమ్‌రాంగ్". దీన్ని బరువైన గట్టి చెక్కతో చేస్తారు. దీని విశేషలక్షణ మేమంటే ఇది విసిరినవారిదగ్గరకే మళ్ళీ గిర్రున తిరిగి వస్తుంది. చేతిలో రాయిఉందికదాఅని దాన్ని పైకి విసిరి తప్పుకోనకపోతే ఆ రాయి విసిరినవారి నెత్తిమీద పడకమానదు. ఆ తరువాత విచారించి ఫలితం శూన్యం. అలాగే శరీరకార్యములైన జారత్వం, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైన వాటిలో మానవులు చిక్కుకుని, చెడిపోతూ,

పాపమునకు దాసులై జీవిస్తూ ఉన్నారు. దేవుడు తన స్వరూపమందు నరులను సృష్టించి, యధార్థవంతులుగా ఉండుటకు సమకూర్చెను గాని, వారు వివిధమైన తంత్రములు కల్పించుకుని, తమ మట్టుకు తామే బుద్ధిమంతులమని తలపోస్తూ, విర్రవీగుతూ పాపమును చేస్తూ ఆజ్ఞను అతిక్రమిస్తూ ఉన్నారు. "ఆజ్ఞాతిక్రమమే పాపము" (1 యోహాను 3:4).

వ్యభిచరించడంవల్ల కుష్ఠువ్యాధి, మద్యపానంవల్ల నరాల బలహీనత, పొగ త్రాగడంవల్ల కేన్సర్ మున్నగు వ్యాధులు సంక్రమిస్తూ ఉంటాయి. తద్వారా ఎవరు చేసిన పాపము వారిని పట్టుకుంటూ వుంటుంది. మానవుడు చేసిన పాపము పూరికనేపోదు. ఎవరి పాపము వారిని తరిమి పట్టుకుంటుంది. బూమ్‌రాంగ్ అనే ఆయుధంలా ఎవరు చేసిన పాపము వారి దగ్గరకే తిరిగి వస్తుంది. ఆ పాపమునకు ఫలితం మరణము.

ప్రతీవాడు పాపమనే ఘోరమైన వ్యాధితో బాధపడుతూ వున్నాడు. మనము పాపము లేనివారమని చెప్పుకొనినయెడల, మనలను మనమే మోసపుచ్చుకొనువారగుదుము (1 యోహాను 1:8). "ఏ భేదమును లేదు; అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" (రోమా 3:23). "మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును" (1 యోహాను 1:9). ఎంతటి ఘోర పాపినైనను సరే ప్రభువైన యేసుక్రీస్తు రక్షించుటకు సమర్థుడు. "పాపులను రక్షించుటకు క్రీస్తుయేసు లోకమునకు వచ్చెను" (1 తిమోతి 1:15) అని బైబిలు చెప్పుచున్నది. "రోగులకేగాని ఆరోగ్యము గలవారికి వైద్యుడక్కరలేదుగదా!" (మత్తయి 9:12). అందుచేత "నీవు రక్షింపబడునట్లు నీ హృదయములోనుండి చెడుతనము కడిగివేసికొనుము" (యిర్మియా 4:14). ఎన్నాళ్ళవరకు నీవు

దుష్టాభిప్రాయములు కలిగియుండి పాపములో మూలుగుతూవుంటావు! తద్వారా "లెక్కలేని అపాయములు నిన్ను చుట్టుకుని వుంటాయి, నీ దోషములు నిన్ను తరిమి పట్టుకొనగా నీవు తలెత్తి చూడలేక పోతావు. లెక్కకు అవి నీ తల వెండ్రుకలను మించి వుంటాయి". పాపము చేయనివాడు ఒకడును లేడు (1 రాజులు 8:46).

"ప్రతివాడు తన దోషముచేతనే మృతిచెందుతూ వున్నాడు. ఎవడు ద్రాక్షకాయలు తినునో వానిపళ్లే పులియును" గదా! (యిర్మీయా 31:30). అందుచేత "మేలుకలుగు మార్గమేది అని యడిగి అందులో నడుచుకొనుడి. అప్పుడు మీకు నెమ్మది కలుగుతుంది" (యిర్మీయా 6:16). యేసు తప్ప వేరొక రక్షకుడు లేడు. "మరి ఎవనివలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము" (అపొ. 4:12). ఆయన నిజమైన దేవుడు, జీవముగల దేవుడు, సదాకాలము వుండు దేవుడు. భూమ్యాకాశములను సృష్టించిన దేవుడు. కావున ప్రియచదువరీ! నీ పాప బంధకములనుండి విడిపించి, రక్షించగల దేవునియొక్క వాక్యము వినుము. "వినుట వలన విశ్వాసము కలుగును. వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును" (రోమా 10:17). వినిన తరువాత విశ్వాసము వుంచుము. విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము. దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను" (హెబ్రీ 11:6). అటుపిమ్మట మారుమనస్సు పొందవలెను. మారుమనస్సు అనగా పాత జీవితమునకు స్వస్తిచెప్పి నూతన జీవితమునకు నాంది పలుకుటయే. "ఆ అజ్ఞాన కాలములను దేవుడు చూచిచూడనట్టుగా ఉండెను. ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు" (అపొ. 17:30). మారుమనస్సు పొందని యెడల

నశించెదరని దేవుడు చెప్పుచున్నాడు (లూకా 13:3). మారుమనస్సును పొందిన తరువాత యేసు ప్రభువని నోటితో ఒప్పుకొనవలెను. "మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న నా తండ్రియెదుట నేనును వానిని ఒప్పుకొందును" (మత్తయి 10 : 32). ఏదనగా—యేసు ప్రభువని నీనోటితో ఒప్పుకొని దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని విశ్వసించినయెడల, నీవు రక్షించబడుదువు. (రోమా 10:9-10). ఆలాగున ఒప్పుకొనిన తరువాత ఆయన ఆజ్ఞకు విధేయులై బాప్తిస్మం పొందవలెను. "నమ్మి బాప్తిస్మం పొందినవాడు రక్షించబడును. నమ్మనివానికి శిక్ష విధించబడును" (మార్కు 16:16). "మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" (అపొ. కార్య. 2:38). "గనుక నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమునుబట్టి ప్రార్థనచేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసుకో" (అ. కార్య. 22 : 16). "ఇంతగొప్ప రక్షణను నిర్లక్ష్యము చేసినయెడల ఏలాగు తప్పించుకొందువు?" (హెబ్రీ 2 : 3).

—ఇసుకపట్ల ఇజ్రాయెల్,
స్కూల్ ఆఫ్ ప్రీచింగ్, కాకినాడ-4.

---

## నీవు ఎవరికన్న మిన్న?

తాను ఎంచుకొనదగిన దానికంటె ఎక్కువగ ఎంచుకొనక దేవుడు ఒక్కొక్కనికి విభజించియిచ్చిన, విశ్వాసపరిమాణము ప్రకారం గాను స్వస్థబుద్ధిగలవాడగుటకై తగినరీతిగా ఎంచుకొనవలెను. ఒకని కన్న ఒకడు, ఘనముగ (మిన్నగా) ఎంచుకొనవలెను (రోమా 12:3). పురుషుడు భార్యకన్న మిన్న. పురుషుడు భార్యకు శిరస్సైయు

యున్నాడు. సంఘమునకు మిన్న క్రీస్తు. క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్నాడు (ఎఫెసీ 5:23).

శిష్యుడు బోధకునికన్న అధికుడు కాడు. శిష్యునికన్న బోధకుడు మిన్న. దాసుడు యజమానికన్న అధికుడు కాడు. దాసునికన్న యజమాని మిన్న (మత్త 10:24)

1) యేసుతో జీవించి ఆయన చేసిన అద్భుతములను చూచి ఆయన శక్తిని ఎరిగిన ఇస్కరియోతు యూదా, ముప్పది వెండినాణెములకు క్రీస్తును అమ్ముకొని పశ్చాత్తాపములేక ఉరిపోసుకొని చచ్చెను. పేతురు క్రీస్తును ఎరుగనని కోడి కూయకమునుపు ముమ్మారు బొంకి చేసినతప్పు తెలిసికొని పశ్చాత్తాపమునొంది, సంతాపపడి ఏడ్చెను (మత్త 26:75). అతనికన్న ఇతను (పేతురు) మిన్న.

2) బెరయవారు పౌలు సీలయు చెప్పిన సంగతులు, ఆసక్తితో విని దేవునివాక్య మంగీకరించి వారు చెప్పిన సంగతులు ఆలాగున్నవో, లేవో యని, ప్రతిదినము లేఖనములను పరిశోధించుచూ వచ్చిరి. వీరు థెస్సలోనికయలోనున్న వారికంటె ఘనులై యుండిరి (అ.కార్య 17:11). వారికన్న వీరు (బెరయ) వారు మిన్న.

3) ప్రార్థన చేయుటకు దేవాలయమునకు వెళ్ళిన యిద్దరిలో ఒకడు పరిసయ్యుడు, మరొకడు సుంకరి. పరిసయ్యుడు నిలువబడి దేవా నేను చోరులును, అన్యాయస్థులును, వ్యభిచారులును నైన ఇతర మనుష్యులవలె నైనను ఈ సుంకరివలెనైనను, ఉండనందుకు నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. వారమునకు రెండుమారులు ఉపవాసము చేయుచున్నాను. నా సంపాదన అంతటిలో పదియవవంతు దేవునికి చెల్లించుచున్నానని ప్రార్థించెను. అయితే సుంకరి దూరముగ నిలువబడి, దేవా! పాపినైన నన్ను కరుణించుమని పలికెను (లూకా 18:10-14). అతనికన్న ఇతను (సుంకరి) మిన్న.

4) శిష్యులు మేము ప్రభువును చూచితిమని తోమాతో చెప్పగ అతడు నేనాయన చేతులలో మేకుల గురుతును చూచి వ్రేలు మేకు

గురుతులలో పెట్టి, నా చెయ్యి ఆయన ప్రక్కలో ఉంచితేనే గాని, నమ్మనే నమ్మనని వారితో చెప్పెను. ఎనిమిది దినములైన తరువాత తోమా వారితో యున్నప్పుడు యేసు వచ్చి మధ్యనిలిచి తోమానుచూచి నీ వ్రేలు ఇటుచాచి నా చేతులు చూడుము. నీ చెయ్యిచాచి నా ప్రక్కలో ఉంచి అవిశ్వాసివి కాక విశ్వాసివై యుండుమనెను. యేసు నీవు చూచి నమ్మితివి. నీకన్న చూడక నమ్మిన శిష్యులు మిన్న (యోహాను 20:24-29) అని చెప్పాడు.

5) పెండ్లికుమారుని ఎదుర్కొనుటకు వెళ్ళిన పదిమంది కన్యకలలో ఐదుగురు దివిటీలను సిద్దెలలో నూనెను తీసుకుపోయిరి. బుద్ధిలేని ఐదుగురు దివిటీలను మాత్రం తీసుకువెళ్ళిరి. నిద్రపోవుచుండిరి. అర్ధరాత్రి వేళ పెండ్లికుమారుని ఎదుర్కొనరండని కేక వినబడగా బుద్ధిగల కన్యకలు తమ దివిటీలతో పెండ్లికుమారునివెంట లోపలికి పోయిరి. తలుపు వేయబడెను. బుద్ధిలేనివారి దివిటీలు ఆరిపోగా నూనెకొరకు అమ్మువారి యొద్దకు పోయివచ్చి అయ్యా తలుపు తీయుమని అడుగగా మిమ్మెరుగనని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను. ఆ దినమైనను ఆ గడియయైనను మీకు తెలియదు గనుక సిద్ధపడి మెళకువగా యుండుడి (మత్త 25:1-13). బుద్ధిలేని ఐదుగురు కన్యకలకన్న బుద్ధిగల కన్యకలు మిన్న.

ప్రియ సోదరీ సోదరుడా, నీవు మారుమనస్సు కల్గి దిన దినము వాక్యం పరిశీలించి మెళకువగా యుండి ప్రార్థించుము. దేవుని రాజ్యప్రవేశము కావలెనన్న నమ్మి బాప్తిస్మము పొందవలెను. నమ్మనివానికి శిక్ష ఉన్నది. నీవు అన్ని విషయములలో మిన్నగా యుండవలెను. క్రీస్తుయేసునకు కల్గిన పరిపూర్ణతకు సమానమైన పరిపూర్ణత గలవారముగా మనము ఎదుగవలెనని ఆయన ఈలాగు నియమించెను (ఎఫెసి 4:13). సోదరా, నీవు పితృపారంపర్యాచారములకు, మనుష్య కల్పిత పద్ధతులు బోధలు సిద్ధాంతములకు లోను

గాక అవి ముట్టక రుచిచూడక లోబడక యుండి వాక్యానుసారము నడుచుటలో మిన్నగా యుండవలెనని ప్రభు కోరుచున్నాడు. అట్లు చేయుదము గాక.

—ఎ. ఇశ్రాయేలు రాజు, కాకినాడ-2

---

ఆమె నారి యనబడును-శి.

## తల్లిగా యుండుట

## *(To be a Mother)*

శారీరకంగా తల్లిగా యుండుట ఏమంత కష్టం కాదు. ప్రతి సంవత్సరం లక్షలాది స్త్రీలు తల్లులగుచున్నారు. కొన్ని సార్లు వారేమి సంకల్పించకుండా, భవిష్యత్తు ఆలోచించకుండా యిది జరిగిపోతుంది. శిశువు గర్భంలో పడినప్పటినుండీ తల్లియొక్క ఆసక్తి ఉన్నను లేకపోయినను సహజంగా అది పెరుగును. ఒక్కొక్కసారి గర్భవిచ్ఛిత్తి (abortion) ద్వారా ఈ క్రొత్త శిశువును హత్య చేయడంకూడా జరుగుతుంది. యిది దేవునికి వ్యతిరేకంగాను, అమాయకమైన పుట్టబో ఆ శిశువుకు, తల్లికి వ్యతిరేకంగాను జరుగుచున్న ఘోర పాపము. ప్రపంచమంతటా లక్షలాది శిశువులను ఈ రీతిగా హత్యచేయడం వలన మానవజాతి దేవునికి లెక్క చెప్పుకోవలసి యుంటుంది.

అయినను, అనేక శిశువులు ప్రకృతి సంకల్పము చొప్పున పెరుగు తారు. సరియైన సమయంలో వారీలోకంలో జన్మిస్తారు. నిరుపేద స్థితిలో గాని, సంపన్న స్థితిలోగాని వారు జన్మించవచ్చు. వారు చిన్న కుటుంబములోనికి గాని, పెద్దకుటుంబములోనికి గాని జన్మించవచ్చును. వారు జన్మించినప్పుడు కుటుంబసభ్యులు సంతోషించవచ్చు, లేదా ద్వేషించవచ్చు. ప్రతి సందర్భము వేరుగాయుండును. అయితే నిస్సహాయమైన ఈ క్రొత్తమానవునికి దేవుడొక ప్రాముఖ్యమైన వ్యక్తిని తల్లిని యిచ్చాడు.

తల్లిగా యుండుట అంటే యేమిటి? శిశువుకు జన్మనిచ్చిన శారీరక సంబంధమైన తల్లిగా గాక, నిజంగా తల్లిగా యుండుట అంటే యేమిటి? తల్లి అంటే యేమిటి?

1. తల్లి ప్రేమమయియున్నది. ఈ క్రొత్త జీవానికి శిశువుతోనే ప్రేమ పెరగడం ఆరంభిస్తాది. ఈ శిశువు కదలడం ఆరంభించుటలో తల్లికి ప్రేమ దిన దినం పెరుగుతాది. ఆ శిశువు జన్మించి నిస్సహాయునిగా తల్లి ఒడిలో పెట్టబడినప్పుడు ఈ ప్రేమ బంధములు మరింత బలపడ్తాయి. శిశువుయొక్క అభివృద్ధిని, విజయాలను ఆమె గమనిస్తూయుంటాది—అతడు నడువడానికి, మాట్లాడడానికి నేర్చుకొంటాడు. స్కూలుకు వెళ్తాడు. శిశువు ఏలాగైతే పెరుగుతూయుంటాడో ఆలాగే ఆమె ప్రేమకూడా పెరుగుతూ యుంటాది. తల్లి ప్రేమకంటె బలమైన మానవబంధము మరొకటి లేదు.

2. తల్లి మృదువైనది. ఆమె తన శిశువును పాలన చేయడంలో గాని ఏదైనా గాయం తగిలినప్పుడు ఓదార్చుటంలో గాని, భయపడినప్పుడు ధైర్యం చెప్పడంలోగాని తల్లి మృదువైనది. బిడ్డలు పెద్దవారైనప్పుడు మానసికంగా గాయపడినా తల్లియొక్క ఓదార్పు, లేదా తల్లి ఒడి మృదువైనది.

3. తల్లి జాలిగలది. బాలికగా నేను ఎదుగుచున్నదినాల్లో నా జీవితంలో నాకు కలిగిన నిరుత్సాహాలను, గాయాలను నేనురుగుదును. అయితే ఇప్పుడు నాబిడ్డలే అట్టి పరిస్థితులను ఎదుర్కొనుచున్నప్పుడు నా బాధలనంతా మరచిపోతాను. సరిగదా నా హృదయమంతా వారి కొరకు జాలితో నిండిపోతాది. వారి బాధను ఉపశమనం చేయడానికి నాకు సాధ్యమైనంతమట్టుకు చేయజూస్తాను.

4. ఇంటిలోనున్న వారందరికీ క్రొత్తబట్టలు కొనడానికి సరిపడినంత డబ్బు లేనప్పుడు, అవి లేకుండగానే సరిపుచ్చుకొనేదెవరు? లేదా, అందరికీ చాలినంత అన్నం లేనప్పుడు తినకుండా వుండేదెవరు? కుటుం

బములో ఏరకమైన త్యాగం అవుసరమైనా తల్లి ఆ త్యాగం చేయడా నికి ఎల్లప్పుడు సంసిద్ధురాలే. బలవంతాన్నిబట్టి గాక ప్రేమనుబట్టి ఆమె అట్లు చేస్తాది.

5. తల్లి క్రమశిక్షణ గరుపుతాది. అవును, తల్లి తన బిడ్డలను నిజంగా ప్రేమించుచున్నయెడల వారికొరకు ఆమె గట్టిగాయుండి అవు సరమైనప్పుడు వారిని సరిదిద్దుతాది. క్రమశిక్షణను అమలుపరుస్తాది బిడ్డలను క్రమశిక్షణలో పెట్టడంవలననే వారివాద్దులను వారెరుగుతారు. ఈ క్రమశిక్షణ నియ్యడానికి తండ్రి సాధారణంగా యింటిలో ఉండక పోవచ్చు. అందువలన తన బిడ్డలను ప్రేమించు తల్లి వారిని క్రమశిక్ష ణలో యుంచును.

6. తల్లి తన బిడ్డలను శిక్షణ (Training) యిస్తాది. స్త్రీలకు దేవుడు జ్ఞానమిచ్చాడు. స్త్రీలు తమ మాటలవలన, చేతలవలన మాదిరి వలన బిడ్డలకు నైతిక సాంఘిక శిక్షణ యిస్తారు. వారి చదువులలో తల్లులు సహాయం చేస్తారు. ముఖ్యంగా క్రైస్తవస్త్రీ తన బిడ్డలు దేవుని బిడ్డలగునట్లు శిక్షణ యిస్తాది.

7. తల్లి తన పిల్లలనెరుగును. ఆమె వారి వ్యక్తిత్వాలను జాగ్ర త్తగా గమనిస్తాది. వారి భావాలను, బలాన్ని, బలహీనతను ఆమె ఎరు గును. వారినిగూర్చిన లోతైన జ్ఞానాన్నిబట్టి ఆమె వారికి మేలైన నడిపింపును ఇయ్యగలదు.

8. తల్లి ప్రార్థనాపరురాలు. బిడ్డలతో తానెల్లప్పుడు ఉండలే నని ఆమె ఎరుగును. ఒక్కొక్కసారి వారికత్యవసరమైన సహాయాన్ని ఇయ్యడానికి ఆమె నిస్సహాయురాలని ఎరుగును. అందువలన చేయ గలిగినదంతా ఆమెచేసి వారిని ప్రార్థనపూర్వకంగా దేవుని చేతుల కప్పగిస్తాది.

ఇవన్నియు తల్లిలో మిళితమైయున్న కొన్ని భాగాలు మాత్రమే. నీవు ఎటువంటి తల్లివై యున్నావు?

—సోదరి. బెట్టీ ఖోట.

# మోషే - 2

## *(Moses)*

"విశ్వాసమును బట్టి అతడు అదృశ్యుడైన వానిని చూచు చున్నట్టు స్థిరబుద్ధిగలవాడై రాజాగ్రహమునకు భయపడక ఐగుప్తును విడిచి పోయెను" (హెబ్రీ 11:27).

మోషే ఒక ఐగుప్తీయుని చంపిన తరువాత జరిగిన సందర్భాన్ని గూర్చి ఈ వచనం చెప్పుచున్నదని అనేకులు తప్పుగా తలుస్తారు (నిర్గమ 2:12-15). అయితే యిది సత్యముకాదు. నిర్గమ 2:15 ను బట్టి మోషే తన ప్రాణమును కాపాడుకొనుటకు ఫరో యొద్దనుండి పారిపోయాడని మనం తెలుసుకోవచ్చును. అయితే హెబ్రీ 11:27 లో మోషే రాజాగ్రహమునకు భయపడలేదని చెప్పబడిన దానితో యిది సమన్వయింపబడుట లేదు. అట్లయితే ఇక్కడ దేన్నిగూర్చి చెప్పబడింది?

మొదటిగా హెబ్రీ 11:27 లో మోషే పారిపోయాడని చెప్పబడలేదని గమనించుము. అతడు పారిపోలేదు గాని, ఐగుప్తును 'విడిచి పోయెను' అని చెప్పబడింది. అతడు విడిచిపోయాడంటే యిది చాల శాంతముగా ఆలోచించి, సంకల్పించి చేసిన పని; అంతేగాని తన ప్రాణ రక్షణకొరకు పారిపోవుచున్నవాని పనికాదు. గనుక మనం, మోషే మరల ఐగుప్తును ఎప్పుడు విడిచిపోయెను? అని అడుగవలసి వస్తుంది. దీని జవాబు: ఇశ్రాయేలు జనాంగము నంతటిని ఐగుప్తు నుండి వాగ్దానము చేయబడిన దేశమునకు నడిపించి తీసికొని పోయినప్పుడు.

గొప్ప ఆశ్చర్యకరమైన సంఘటనల సంపుటి యనంతరం ఈ నిర్గమం సంభవించింది. ఫరో ఇశ్రాయేలీయులను విడిచిపెట్టడానికి ముందు పది రకాలైన తెగుళ్ళగు రక్తము, కప్పలు, పేలు, ఈగలు, వడగండ్లు, మిడతలు, పశువులకు తెగుళ్ళు, మనుష్యులకు పశువులకు

పొక్కులుపొక్కే దద్దురులు, చీకటి, చివరిగా తొలిసంతానం మరణం మొదలగునవి అవుసరమయ్యాయి.

ఇశ్రాయేలీయులు కూడా సిద్ధపడకముందు ఐగుప్తు దేశాన్ని విడిచి వెళ్ళుట అసంభవమైన సంగతి. నిర్గమ 12, 13 అధ్యాయాలలో రికార్డు చేయబడిన వారి క్రియలు మొదటి పస్కా భోజనాన్ని మనకు తెలియజేస్తున్నాయి. ఆ విందును ఇశ్రాయేలీయులు అప్పటినుండి ఆచరించవలసియున్నది. మన ప్రభువు అప్పగింపబడకముందు కూడ ఆయన ఈ భోజనములో పాల్గొన్నాడు. ఇంచుమించు ముప్పై లక్షల మంది తమ ఆస్థులతోను, పశువులతోను బయలుదేరి ఒకేసారి వచ్చుట ఎంత ఆశ్చర్యకరమైన సంగతి !

మోషే ఈ ప్రజలను బయటికి ఎందుకు నడిపించుకొనివచ్చాడు? దేవుడు మార్గాన్ని చూపుతాడని, చూపగలడని ఆయనపై అతనికున్న విశ్వాసమునుబట్టియే. ఐగుప్తుదేశాన్ని తన బాహుబలముచేత కృంగదీసిన యెహోవా దేవునిశక్తిని చూచేకొలది మోషే విశ్వాసము మరింత బలపడింది. దేవునియందు తన విశ్వాసము పెరిగేకొలది రాజునుగూర్చిన భయము అతనికి తగ్గుతు వచ్చింది.

మన చుట్టుయున్న అందమైన ప్రపంచ ప్రకృతిలో దేవుని యొక్క బాహుబలాన్ని మనముకూడ చూడగలము. "ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది" (కీర్తన 19:1). మన శరీరములోయున్న అంతరింద్రియములు పనిచేయు విధానాన్ని గమనిస్తే దేవునియెడల మనకు భయం పుడతాది. అందుకే కీర్తనల గ్రంథకర్త యిట్లనుచున్నాడు: "నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి" (కీర్తన 139:14).

— డేవిడ్ జాన్సన్.

## ఏ భావములో బాప్తిస్మము రక్షించుచున్నది ?

*(In what sense Does Baptism Save ?)*

బాప్తిస్మము మనలను రక్షించుచున్నదని 1 పేతురు 3:21 లో బైబిలు చెప్పుచున్నది. యిది నీటి బాప్తిస్మమునుగూర్చి చెప్పబడిన వాక్యభాగము. అయితే 1 పేతురు 3:21 లో బాప్తిస్మము మనలను అలంకార రీతిలో రక్షించునని చెప్పబడిందని కొందరంటారు. అయితే అది అట్లు చెప్పుటలేదు. అది బాప్తిస్మము మనలను రక్షించునని చెప్పుచున్నది!

అయితే ఏ భావములో బాప్తిస్మము మనలను రక్షించుచున్నది? ఒకడు నీటిలో మునగగానే ఆ నీటివలన అతని పాపములు కడిగివేయబడుననే భావములో అది తప్పక చెప్పడంలేదు.

నోవహు ఓడలో ఎనిమిదిమంది నీటిద్వారా రక్షణ పొందిరని 1 పేతురు 3:20 చెప్పుచున్నది. వారు నోవహు, నోవహు భార్య, అతని ముగ్గురు కుమారులు, ముగ్గురు కోడండ్లు. ఈ ఎనిమిదిమంది నీటిలోనుండి నీటిద్వారా రక్షింపబడలేదు. అయితే వారు నీటిద్వారా రక్షింపబడ్డారని దేవుని వాక్యం చెబుతుంది. వారు నీటిలోనుండి ఓడద్వారా రక్షింపబడ్డారు. అయితే వారు అతి ఘోరమైన, దుష్టత్వముతోను, పాపముతోను నిండియున్న ప్రపంచమునుండి నీటిద్వారా రక్షింపబడ్డారు (ఆది 6:5). జలప్రళయముయొక్క నీరు ఆ పాపపు ప్రపంచాన్ని నాశనం చేసేసింది. ఆ దుష్ట ప్రపంచానికి, దుష్ట ప్రపంచమునుండి రక్షింపబడిన ప్రజలకు మధ్య జలప్రళయముయొక్క నీరున్నది. అందుకే "దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది" యని 1 పేతురు 3 : 21 లో పేతురు చెప్పాడు. ఆ ఎనిమిదిమంది రక్షింపబడిన దానికి సాదృశ్యంగా బాప్తిస్మము రక్షించుచున్నది. ఓడలో ఎనిమిదిమంది రక్షింపబడడం ఛాయయైతే, మనం బాప్తిస్మముద్వారా రక్షింపబడడం దాని నిజస్వరూపం.

బాప్తిస్మము విశ్వాస సంబంధమైన ఒక క్రియ. దాని ద్వారా ఒకడు పాపపు ప్రపంచాన్ని విడనాడి, క్రీస్తులో ఒక క్రొత్త ప్రపంచములోనికి ప్రవేశిస్తాడు. దానిలో క్రీస్తు అతన్ని రక్షిస్తాడు (గల 3:27; రోమా 6:3, 4; 2 కొరింథీ 5:17).

రక్షణ క్రీస్తులో యున్నది. సరియైన విశ్వాసము, మారుమనస్సు ఒప్పుకోలు జరిగిన తరువాత బాప్తిస్మముద్వారా రక్షించుచున్న క్రీస్తులోనికి ఒకడు ప్రవేశిస్తాడు. ఈ భావములో బాప్తిస్మము ఇప్పుడు మనలను రక్షించుచున్నది!

—బేసిల్ ఓవర్టన్

---

## క్రీస్తును ఒప్పుకొనుట

*(Confessing Christ)*

నీవు క్రీస్తునందు విశ్వాసివి యైతే, నీ పేరు పరలోకములో క్రీస్తు ఒప్పుకొనాలని తప్పకుండా కోరతావు. మనం ఆయన నామమును ఒప్పుకొంటే దేవుని కుమారుడు తప్పకుండా మనలను ఒప్పుకొంటాడు. "మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొను వాడెవడో పరలోకమందున్న నా తండ్రియెదుట నేనును వానిని ఒప్పుకొందును" (మత్తయి 10:32).

### రక్షణకు

క్రీస్తును ఒప్పుకొనడంలోని ప్రాముఖ్యత ఎంతో యున్నది. విశ్వాస బోధలో ఒప్పుకొనడాన్ని గూర్చి పౌలు ఇట్లు చెప్పాడు: "యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల నీవు రక్షింపబడుదువు. ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును" (రోమా 10:9-10). విశ్వసించినవాడు తన విశ్వాసాన్ని యితరులకు తెలియ చెప్పకపోతే అది పరిహాసమే గదా.

సువార్తికుడైన ఫిలిప్పు ఐతియోపీయ నపుంసకునికి క్రీస్తును
గూర్చిన సువార్త ప్రకటింపగా, అతడు "ఇదిగో నీళ్ళు నాకు బాప్తిస్మ
మిచ్చుటకు ఆటంకమేమని" అడిగాడు. అప్పుడు ఫిలిప్పు - నీవు పూర్ణ
హృదయముతో విశ్వసించినయెడల పొందవచ్చునని చెప్పెను. అతడు-
యేసుక్రీస్తు దేవుని కుమారుడని విశ్వసించుచున్నానని యుత్తర
మిచ్చెను (అపో.కా. 8:36-37). బాప్తిస్మముద్వారా తన విధేయత
కనుపరచిన తరువాత ఆ నపుంసకుడు సంతోషించుచు తన మార్గాన
వెళ్ళాడు.

## దానిలో ఇమిడియున్నవి

యేసే ప్రభువని ఒప్పుకొనుటవలన ఒకడు యేసు తన జీవిత
యజమాని అయ్యాడని గుర్తిస్తాడు. నడిపింపుకొరకు, శక్తికొరకు
అతడు ఆయన యిచ్చిన వాక్యముద్వారా ఆయనవైపు చూస్తాడు.
అతడిక ఎన్నడు మానవ విశ్వాస ప్రమాణములవైపుగాని, వారి బోధల
వైపుగాని, లేక తన స్వార్థపర కోరికలవైపుగాని దృష్టి యుంచడు.
అన్నిటికంటె ముఖ్యముగా అతడొప్పుకొనిన ప్రభువును సంతోష
పెట్టుటకు చూస్తాడు.

యేసు ప్రభువుకు కూడ ఈ మంచి ఒప్పుకోలులో సిలువను
సహించ వలసి వచ్చింది (1 తిమో 6:13; మత్త 27:11-26). మనం
క్రీస్తును ఒప్పుకొనినందున శ్రమలు, నిందలు, చివరకు మరణం కూడా
ఎదుర్కో-వలసి వస్తాది. ఆయన కొరకు మనం జీవించేలాగున అది మన
కు నడిపిస్తాది. "క్రీస్తు ప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నది;
ఏలాగనగా అందరి కొరకు ఒకడు మృతిపొందెను గనుక అందరును
మృతిపొందిరనియు, జీవించువారికమీదట తమ కొరకు కాక, తమ
కొరకు మృతి పొంది తిరిగి లేచిన వాని కొరకే జీవించుటకు ఆయన
అందరికొరకు మృతిపొందెననియు నిశ్చయించుకొను చున్నాము"
(2 కొరింథీ 5:14-15).

క్రీస్తును ఒప్పుకొనడంలో విశ్వాస సంబంధమైన మంచి పో
టము ఇమిడియున్నది (1 తిమో 6:12). క్రీస్తును ఒప్పుకొని క్రైస్త
డైన వాడు, మానవులను రక్షించుటకున్న దేవుని కృపను గూర్చి
శుభవార్తను తప్పక ప్రకటిస్తాడు. "సువార్తను గూర్చి నేను సిగ్గుప
వాడను కాను, ఏలయనగా నమ్ము ప్రతివానికి...రక్షణ కలుగజే
టకు అది దేవుని శక్తియై యున్నది" (రోమా 1:16).

## ఇప్పుడా? మరొకప్పుడా?

అందరు క్రీస్తును ఒప్పుకొనే ఒక సమయం వచ్చుచున్నది. వా
ఈ లోకంలో జీవించుచుండగా ఆయనను ఒప్పుకొనడానికి నిరాకరించి
వారు కూడ ఆ దినమందు ఆయనను ఒప్పుకొంటారు. "అందుచేత
పరలోక మందున్న వారిలో గాని, భూమి మీద ఉన్న వారిలో గా
భూమి క్రింద ఉన్న వారిలో గాని ప్రతివాని మోకాలును యేసునా
మున వంగునట్లును, ప్రతివాని నాలుకయు యేసుక్రీస్తు ప్రభువని ఒ
కొనునట్లును దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామ
నకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను" (ఫిలిప్పీ 2:10-11)

ఈ జీవితం గడిచిపోయిన తరువాత ఆయనను ఒప్పుకొని రక్షి
బడాలంటే అది సాధ్యపడదు. "మనుష్యులొకసారే మృతి పొం
వలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును" (హె
9:27). "మన ప్రభువైన యేసు తన ప్రభావమును కనుపరచు దూ
లతో కూడ పరలోకమునుండి అగ్నిజ్వాలలలో ప్రత్యక్షమై దేవు
నెరుగని వారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారి
ప్రతిదండన చేయును" (2 థెస్స 1:7-8).

నీవింకా ఆ మంచి ఒప్పుకోలును చేయకుండా యున్నట్లయి
ఇప్పుడే ఆయనను ఒప్పుకొనుము. "జీవవృక్షమునకు హక్కుగలవారై
గుమ్మములగుండ ఆ పట్టణములోనికి ప్రవేశించునట్లు తమ వస్త్రము
లను ఉదుకుకొనువారు ధన్యులు" (ప్రక 22:14).

విశ్వాసముంచు, పాపముల విషయమై మారుమనస్సు పొందు, ఆయన నామాన్ని ఒప్పుకొని, బాప్తిస్మము పొందు. రక్షింపబడి ఆయన నామాన్ని ఒప్పుకొంటూ జీవించు.

—వెర్నాన్ షఫ్ లెట్.

# సువార్త కూటములు

క్రీస్తునుగూర్చి, ఆయన సంఘాన్నిగూర్చి, బైబిలు గ్రంథాన్ని గూర్చి విపులంగా తెలిసికొనే సదవకాశం! రండి, బైబిలు సత్యములను తెలిసికొనండి. అందరికీ మా ఆహ్వానం !!

స్థలం : క్రీస్తు సంఘం
రామారావుపేట, కాకినాడ - 4

సమయం : 1985 ఫిబ్రవరి 28 నుండి
మార్చి 3 వరకు

ప్రసంగీకులు : Bro. పెర్రి B. కోతమ్
(బైబిలు వేదపండితులు,
క్రీస్తు సంఘం, U.S.A.)

దూరమునుండి వచ్చువారికి ఉచిత భోజన వసతి సౌకర్యాలు కలవు. బంధుమిత్ర సపరివారముతో వచ్చి మాతో పాలొనండి. ఆత్మీయ దీవెనలు పొందండి.

క్రీస్తు సంఘం
కాకినాడ - 4

# బైబిలు సంభాషణ

**ప్రశ్న : ప్రత్యక్ష గుడారం ఏమయ్యింది?**

జవాబు : ఎబినెజరులో ఇశ్రాయేలీయులతో ఫిలిష్తీయులు చేసి యుద్ధములో ఆ గుడారం నాశనం చేయబడిందని చాలమంది చెబు తారు (1 సమూ 4-6 అధ్యా). అయితే 2 దినవృ 5:5 లో ఇట్లు వ్రాయబడి యున్నది : "లేవీయులును యాజకులును మందసమును సమాజపు గుడారమును గుడారమందుండు ప్రతిష్ఠితములగు ఉపకరణము లన్నిటిని తీసికొని వచ్చిరి". ఇవన్నియు సొలొమోను కట్టించి మందిరంలో ఉంచబడినవి. అవన్నీ అక్కడ ఉంటే ఈ గుడారము బహుశ బబులోను దండయాత్రలో నాశనమయ్యింది.

నేను నీకు కనుపరచు విధముగా మందిరముయొక్క రూపాన్ని నిర్మించాలని దేవుడు మోషేకు చెప్పాడు (నిర్గ 29:5). ఆయన చెప్ప రీతిగా మనము ఆయనను ఆరాధించాలని దేవుని కోరిక. క్రైస్తవు లాయనను ఆత్మతోను, సత్యంతోను ఆరాధించాలి (యోహాను 4:24). గుడారము నాశనమైపోయి ఉండవచ్చును గాని ఆ పాఠం నిలిచే యున్నది : దేవుని పనులు దేవుని మాటచొప్పున చెయ్యబడాలి!!

---

Regd. No. H/KD-45/KD. H.O.

From
SATYA WAKKU
P.O. Box. 80
KAKINADA-533 001

To

..............................

..............................

..............................

..............................